డాక్టర్ దిగుమర్తికి అమెరికన్ ఫెలోషిప్

విశాఖసిటీ, నవంబర్5(ప్రభన్యూస్)ఃప్రముఖ కేన్సర్‌వైద్యనిపుణుడు, డాక్టర్‌దిగుమర్తి రఘునాధరావుకు ప్రఖ్యాత అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్‌నుంచి ఫెలోషిప్ ను దక్కింది. ఇకపై ఆయనకు ఫెలో ఆఫ్ ది అమెరికన్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ దక్కనుంది. ఈ మేరకు అమెరికాలోని ఏసీపీ క్రెడెన్షియల్ కమిటీ చైర్మన్ మాథ్యూ బి. క్యారోల్ (ఎమ్‌డీఎఫ్ ఏసీపీ) సమాచారం కూడా పంపించారు. ఇంటర్నల్ మెడిసిన్ అండ్ కమ్యూనిటీ విభాగంలో డాక్టర్ దిగుమర్తి వివిధ సేవలందించినందుకు ఈ ఏసీపీన్ సభ్యత్వం కోసం మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంలో ప్రోగ్రాం వలంటీర్లగా తయారు చేయాలని ఆకాంక్షించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే సర్టిఫికెట్‌తో పాటు కళాశాల ఏర్పాటుకు సంబంధించిన నిధుల మంజూరు వివరాలను కూడా మెయిల్ చేస్తామని మాథ్యూ వివరించారు.

నగర ప్రభ
ఆంధ్రప్రభ

కాలుష్యరహితం

డాబాగార్డెన్స్, నవంబర్ 5(ప్రభన్యూస్) : కరోనా ముప్పు ఇంకా తొలగలేదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు కోరారు. కరోనా విజృంభిస్తున్న వేళ రసాయన భరిత టపాసులను కాల్చడం వల్ల గాలి, నీరు కలుషితమవుతాయన్నారు. శబ్ద కాలుష్యం కూడా ఇబ్బందేనన్నారు. ఈ కాలుష్యం వల్ల చిన్న పిల్లలు, వృద్దులు, కరోనా వ్యాధి గ్రస్తులు, వ్యాధి వచ్చి తగ్గిన వారు కూడా ఇబ్బందులకు గురవుతారన్నారు. పక్క రాష్ట్రమైన ఒరిస్సా ఇప్పటికే టపాసుల అమ్మకం, వాడకాన్ని నిషేధించిందని మన ప్రభుత్వం కూడా అటువంటి చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణానికి నష్టం కలగకుండా ఇంట్లోనే దీపాలు వెలిగించుకుని, లక్ష్మి పూజలు చేసుకోవాలని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మిఠాయిలు పంచుకుని ఆనందంగా దీపావళి పండుగను జరుపుకుందామని సంకు పిలుపునిచ్చారు.

చంద్రబాబునాయుడుపై 27 కేసులు పెండింగులో వుండగా ఈ కేసులు అన్నింటినీ కూడా స్టేలు తెచ్చుకున్నారని అన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ఎన్.వి.రమణకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రాసిన లేఖపై త్వరితగతిన విచారణ చేపట్టాలని అన్నారు.

పైనపి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అధ్యర్థులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల
బంద్‌ను జయప్రదం చేయండి

అక్కయ్యపాలెం, నవంబరు 5 (ప్రభ న్యూస్) ఃకేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 26న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని చిరు వ్యాపారుల సంఘం నగర కార్యదర్శి ఒ.అప్పారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం కంచరపాలెం రైతుబజార్ వద్ద జరిగిన సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను ప్రయివేటీకరణ చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు ఎం. ఈశ్వరరావు, బమ్మిడి అప్పారావు, డి.పైడి రాజు, మణికంఠ, సంతోషి, శివ, అప్పలరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సిరిపురం ,నవంబర్ 5 (ప్రభన్యూస్)ఃహెచ్‌బికాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమతులు కోసం కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎలక్ట్రికల్ జోన్ వన్ ఇఇ ఎల్. మహేంద్రనాథ్ గురువారం తెలిపారు.ఎంఎంటిసికాలనీ, డాక్టర్స్‌కాలనీ, కెజిహెచ్‌కాలనీ, డ్రాప్ ఇన్ గెస్టు హౌస్ ఏరియా బివిఎన్‌ఎల్ ఆఫీస్, మయూరి పంక్షన్ హాల్ ఏరియా ప్రాంతాల్లోవిద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టుతెలిపారు. ఈప్రాంతవాసులు విద్యుత్‌శాఖతో సహకరించాలని కోరారు.

ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్

సిఐఎన్: L65001AP1988PLC094913

నమోదిత కార్యాలయం: ఫ్లాట్ నెం. 9-29-7/2, ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, సీతమ్మధార, విశాఖపట్నం - 530013, ఆంధ్రప్రదేశ్, ఇండియా. ఫోన్ నెం.: 0891-2564450

ఈమెయిల్: sslimited@yahoo.co.in; వెబ్‌సైట్: www.sslimited.com

బహిరంగ ప్రకటన

వాటాదారులు గమనించుట కొరకు

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (సవ్యమ్మర్ తేది 05.05.2020 ప్రకారం) మరియు సెబి (సవ్యమ్మర్ తేది: 12.05.2020 ప్రకారం) వాటాదారులకు వోటీయులు మరియు వార్షిక నివేదికల యొక్క భౌతిక ప్రతులు పంపిణీ నుండి మినహాయింపు మరియు కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి దృష్ట్యా కేలండర్ ఇయర్ 2020 కాలంలో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వార్షిక సర్వసభ్య సమావేశాలు (ఎజిఎం) నిర్వహణ అనుమతిస్తూ కూడా మినహాయింపును అనుసరించింది. కంపెనీల చట్టం 2013 యొక్క నిబంధనలు, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 మరియు ఎంసిఎ సర్యుక్యులర్ల యొక్క నిబంధనలు అనుసరించి కంపెనీ యొక్క 52వ ఎజిఎం వీసి / ఓఎవిఎం ద్వారా నిర్వహించబడును.

పైన సూచించిన సర్యుక్యులర్లకు అనుగుణంగా ఎజిఎం నోటీసు మరియు / లేదా ఆర్థిక సంవత్సరం (ల) లో సమీపు కాబడిన ఇ-మెయిల్ చిరునామాలు కలిగిన వాటాదారులందరికీ పంపబడును.

నోటీసు / వార్షిక నివేదిక 2019-20 యొక్క భౌతిక ప్రతులను ఎజిఎం కు ముందు లేదా అ తరువాతగాని సభ్యులకు పంపబడవని తయారీసి గమనించగలరు.

భౌతిక రూపంలో వాటాలు కలిగిన వాటాదారులు కంపెనీ యొక్క ఆర్టిఎ అనగా మెస్సర్స్ కిఫిసిసి కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ (ఫోన్: 044-28556121), ఇమెయిల్ ఐడి: bsschennai@gmail.com తో వారి ఇ-మెయిల్ చిరునామా, మొబైల్ మరియు బ్యాంకు మాండేట్, మరియు డిమెటీరియలైజ్ రూపంలో వాటాలు కలిగిన వాటాదారులు ఇ-మెయిల్ చిరునామా, బ్యాంకు మాండేట్ మరియు మొబైల్ ఆపరేట్ చేయుట కొరకు వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ సంప్రదించవలసినదిగా కోరడమైనది. భౌతిక రూపంలో వాటాలు కలిగిన వాటాదారులు భౌతిక రూపంలో వాటాల యొక్క బదిలాయింపుగా డిమాట్ రూపంలో వారు కలిగియున్నపి మార్పుడకు అవశ్యక సెబి వారివే పోషించబడినది.

కంపెనీ యొక్క 52వ వార్షిక సర్వసభ్య సమావేశం యొక్క నోటీసు మెస్సర్ పాలివ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎంఎసిఇ) యొక్క వెబ్‌సైట్ https:// www.msei.in/ మరియు కంపెని యొక్క వెబ్‌సైట్ www.sslimited.com పై కూడా అందుబాటులో కలదు.

ఎస్ఎస్ఎఫ్ లిమిటెడ్ కొరకు
సం/- వి.శశికాంత్
కంపెనీ సెక్రటరీ మరియు సమన్వయ అధికారి

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 09-11-2020